# ప్రభుత్వ బడుల బలోపేతమే ధ్యేయం

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి, జూన్ 18 : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కొల్‌ముంతల్‌పహాడ్ గ్రామ పంచాయతీలో నిర్మించిన కస్తూర్బాగాంధీ ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో రూ.240 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయినీ జమున మాదవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదీపాల వేణుాదర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు దూదీపాల రేఖ శ్రీదర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన ఆల్లంపల్లి నర్సింహ, ఎంపి సీరాజ్‌ఖాన ఉట్కూరీ వేమన్‌రెడ్డి, పస్నూరీ యుగేందర్‌రెడ్డి, కాసర్ల వెంకటేవ్వర్లు, కుంభం శ్రీనివాస్‌గౌడ్, గంధం సురేశ్, డీఈ శైలజ, ఎంఈవో నాగేశ్వరరావు, ఎంపీడీవో బాలరాజరెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపాల్ సరళ పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న ఎంఈవో

పెద్దవూర, జూన్ 17: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంఈవో తరి రాము అన్నారు. బుధవారం మండలంలోని తమ్మడపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆయన నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగ్‌లు, షూ, పెన్నులు పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం ఆయన తుప్పలమడుగు, వీదులగూడెం గ్రామాలను సందర్శించారు. రూ.4 వేలు అందజేసి వీధులగూడెం విద్యార్థుల కోసం ఒక ఆటోను ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేశారుర. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వలికి పెద్దమ్మ, ఉపాధ్యాయులు జతిన్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, సీఆర్పీ వెంకటయ్య, దాత వర్ర గోవిందరెడ్డి, వర్ర రామాంజిరెడ్డి, వర్ర సైదిరెడ్డి తదితరులున్నారు.

### ప్రభుత్వ కళాశాలల్లో చేరండి

విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరి నాణ్యమైన విద్యను పొందాలని హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అడ్మిషన్ల కోసం ప్రచారం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు ఇంజినీరింగ్, ఫార్మాసీపై తరగతుల్లో చేరితే ఫీజును ప్రభుత్వమే చెల్లిస్తుందని, పాఠ్య పుస్తకాలు, ఉపకార వేతనాలు అందచేస్తారని తెలిపారు. అధ్యాపకులు శిల్ప, ఆదిరెడ్డి, వెంకట్ నాయక్, బాలరాజు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో చిన్నారుల భవిష్యత్‌కు బాటలు



నిడమనూరులో అక్షరాభ్యాసం చేయిస్తున్న టీచర్ రాజేశ్వరి

నిడమనూరు, జూన్ 18 : చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసేది అంగన్‌వాడీల్లోనే అని టీచర్ ఏకుల రాజేశ్వరి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-5లో బుధవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుమలత, ఆశావర్కర్ జ్యోతి, ఆయా గోవర్ధన తదితరులున్నారు.



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న సూపర్‌వైజర్ యాదమ్మ

### చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

తిరుమలగిరి(సాగర్), జూన్ 18: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-3లో సూపర్‌వైజర్ యాదమ్మ బుధవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో బోధిస్తారని తెలిపారు. ఎగ్ బిర్యాని వంటి పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమణ, కళావతి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## పేదోళ్లకు న్యాయం చేస్తూ అభివృద్ధి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చండూరు,జూన్ 18: పేదోళ్లకు న్యాయం చేసుకుంటూనే అభివృద్ధి చేస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కనగల్ నుంచి మాల్ ఆర్‌అండ్‌బీ రోడ్డు విస్తరణలో భాగంగా బంగారిగడ్డ గ్రామంలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న బాధితులతో మాట్లాడారు. ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో రోడ్ల విస్తరణ తప్పదన్నారు. ఇందుకుగాను అందరూ సహకరించాలన్నారు. బంగారుగడ్డ గ్రామ పరిధిలో డ్రైనేజీ నిర్మాణంతో పాటు 66 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం నేపథ్యంలో ఇండ్లు కోల్పోతున్న పేదలకు ఏదోరకంగా నాయ్యం చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు బాధితులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి తమకు న్యాయం చేయాలని వినవించుకున్నారు.

## డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూన్ 18: వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలను, నీటి సరఫరా పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పబ్లిక్ హెల్త్, మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. అమృత్ పథకం ద్వారా పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. కాల్వల్లో పేరుకుపోతున్న చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.

## శతాధిక వృద్ధురాలి మృతి



శాలిగౌరరారం, జూన్ 18: మండలంలోని తక్కెళ్లపహాడ్ గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు మృతి చెందారు. ఆ గ్రామానికి చెందిన వేల్పుల వీరమ్మ (107) బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు. వీరమ్మకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## ప్రశాంతంగా తొలి రోజు టెట్ పరీక్ష

రామగిరి, జూన్ 18: టిఎస్ టెట్ పరీక్ష తొలి రోజు బుధవారం ప్రశాంతంగా సాగింది. నల్లగొండలోని ఎస్‌పీఆర్ పాఠశాల ఆవరణ ఆన్‌లైన్ పరీక్ష కేంద్రంలో ఉదయం 9 నుంచి 11:30 గంటల వరకు జరిగిన పరీక్షకు 185 మంది హాజరుకావాల్సి ఉండగా 153 మంది హాజరయ్యారు. 32 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు జరిగిన పరీక్షలకు 185 మందికి 118 మంది హాజరయ్యారు. 67 మంది గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ నీలంరెడ్డి వెల్లడించారు. డీఈవో కార్యాలయ సమగ్రశిక్ష సెక్టోరియల్ అధికారి రామచంద్రయ్య పర్యవేక్షించారు.

## ఇంకుడుగుంతలను పటిష్టంగా నిర్మించాలి

నిడమనూరు, జూన్ 18 : ఇంకుడుగుంతలను పటిష్టంగా నిర్మించాలని భారత ప్రభుత్వ కేంద్ర జల సంఘం నోడల్ అధికారి సంతోశ్‌కుమార్ ఆదేశించారు. ముకుందాపురం, నారమ్మ గూడెం, రేగులగడ్డ, తుమ్మడం, వల్లభాపురం, నిడమనూరు, వేంపాడు, వెనిగండ్ల, మారుపాక, ఊట్కూరు, ముప్పారం, గుంటిపల్లి, బంకాపురం గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఉపాధి హామీలో భూగర్భ జలాల నిల్వ పెరుగుదల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మిర్యాలగూడ క్లస్టర్ ఏపీడీ బాలకృష్ణ, ఏపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు గంగుల లింగయ్య, నర్సింహాచారి, సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు సైదులు, వెంకటరత్నం, శ్రీనివాస్, నర్సింహారావు, సత్యవాణి, సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం పరీక్షలు

మర్రిగూడ, జూన్ 18 : రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లోని క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం జడ్పీ హైస్కూల్‌లో ఈ నెల 19న మండలంలోని బాల బాలికలకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ బుధవారం తెలిపారు. తేదీ 1-09-2016 నుంచి 31-08-2017 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులన్నారు. ఆసక్తిగల వారు బోనఫైడ్, బర్త్ సర్టిఫికెట్, 8 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రంతో ఎంపిక ప్రక్రియకు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సూచించారు.

## శ్రీరాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడిగా అక్కెనపల్లి మీనయ్య



నీలగిరి, జూన్ 18: నల్లగొండ పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర కాలనీ సంక్షేమ గౌరవాధ్యక్షుడిగా అక్కెనపల్లి మీనయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంక్షేమ సంఘం పాలకవర్గాన్ని బుధవారం సంఘం కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడ్ల సత్తిరెడ్డి, కార్యదర్శిగా నిమ్మల పిచ్చయ్య, కోశాధికారిగా రేఖల కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి శ్రీనివాసులు, ఉపకార్యదర్శిగా కొత్తపల్లి శ్రీమన్నానారాయణ, కార్యవర్గ సభ్యులుగా బండారు రామలింగం, వరకాంతం రాజేశ్‌రెడ్డి, జైనికిరణ్ కుమార్, సోమారపు రాములు, పత్తి భద్రయ్య, పేరాల రామస్వామి ఎన్నికయ్యారు, ఎన్నికల అధికారిగా అక్కెనపల్లి విద్యాసాగర్ వ్యవహరించారు.

## రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

గుర్రంపోడ్, జూన్ 18 : రైతు భరోసా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 5 వరకు భూ భారతిలో రిజిస్ట్రేషన్ అయిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 20 వరకు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎడమకాల్వ కట్టకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి



కట్టను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ, జూన్ 18: సాగర్ ఎడమ కాల్వ కట్టలకు లైనింగ్ లేక కోతలకు గురవుతున్నాయని వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఆయన సీపీఎం నాయకులతో కలిసి మండలంలోని దొండవారిగూడెం వద్ద కోతకు గురవుతున్న సాగర్ ఎడమకాల్వ కట్టను పరిశీలించి మాట్లాడారు. ఎడమకాల్వకు సీసీ లైనింగ్ చేయకుండా వదిలివేయడంతో 10 నుంచి 15 కి.మీలోపు అనేక చోట్ల కాల్వకట్టలు బలహీనంగా మారి కోతకు గుర్తై తెగిపోయే పరిస్థితి నెలకొంటోందన్నారు. ఎడమకాల్వ మరమ్మతులకు నిధులు విడుదల చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, మల్లు గౌతంరెడ్డి, బొగ్గరపు కృష్ణయ్య, రెమడాల భిక్షం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం సులభతరం



మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు, జూన్ 18 : ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతితో భూ సమస్యల పరిష్కారం సులభతరమవుతుందని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని తుమ్మడం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును ఆయన ప్రారంభించారు. తొమ్మిదేండ్లుగా భూ సమస్యలు పరిష్కారానికి నోచక ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, గిర్దావర్లు సందీప్, మండల సర్వేయర్ విజయ్ కుమార్, దాడి రాజిరెడ్డి, నాయకులు ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కుంకుట్ల కోటమ్మ యాదగిరి, పిల్లి రమేశ్, బుర్రి వెంకన్నలున్నారు.

## కేజీబీవీని ప్రారంభించిన ఎమ్మెల్యే



కేజీబీవీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

నమస్తే ఎఫెక్ట్

కొండమల్లేపల్లి, జూన్ 18 : మండలంలో నూతనంగా నిర్మించిన కేజీబీవీ పనులు పూర్తయి పది నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడంతో మంగళవారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో 'కేజీబీవీ ప్రారంభమెప్పుడో' శీర్షకతో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. పెండింగ్‌లో ఉన్న పనులు రాత్రికి రాత్రే పూర్తి చేసి బుధవారం కేజీబీవీని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో ప్రారంభించారు. కేజీబీవీని ప్రారంభించడానికి కృషి చేసిన నమస్తే తెలంగాణకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల ప్రత్యేక అధికారిగా సుబ్బారావు

నల్లగొండ సిటీ జూన్ 18 : కనగల్ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సుబ్బారావును నియమిస్తూ కలెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో జయరాం, పర్యవేక్షకులు ఆండాలు, జూనియర్ అసిస్టెంట్లు గోవర్ధనబాయి, కార్తీక్ ఉన్నారు.

## 20న చెన్నకేశవస్వామి ఆలయ వార్షికోత్సవం

మిర్యాలగూడ, జూన్ 18: యాద్గార్‌పల్లి గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి, పర్వతవర్ధిని సమేత అగస్త్యేశ్వరస్వామి దేవాలయ వార్షికోత్సవాన్ని ఈ నెల 20న నిర్వహించనున్నట్లు రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు, ఆలయ కమిటీ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 20న ఉదయం 6 గంటలకు అగస్త్యేశ్వరస్వామికి మహన్యాస పూర్వక పంచామృతాభిషేకాలు, 8 గంటలకు శ్రీచెన్నకేశవస్వామికి పంచామృతాభిషేకాలు, ఉదయం 10గంటలకు మూలమంత్ర హోమం పూర్ణాహుతి, 11 గంటలకు శ్రీదేవిభూదేవి చెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవం, సాయంత్రం 5 గంటలకు ఉత్సవమూర్తుల ఊరేగింపు, అనంతరం పవళింపు సేవ ఉంటుందన్నారు.

## నరేశ్ కుటుంబానికి ఆర్థిక సాయం

శాలిగౌరారం, జూన్ 18 : మండలంలోని చిత్తలూర్ గ్రామానికి చెందిన గిరగాని నరేశ్ ఇటీవల తుడిమిడి గ్రామంలో ట్రాక్టర్ కింద పడి మృతి చెందిన విషయం తెలిసిందే. తుడిమిడి గ్రామంలోని ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.85 వేలను పోగు చేశారు. బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరు శంకర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మగారి రవి, యూనియన్ సభ్యులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి జైలు శిక్ష

నల్లగొండ సిటీ జూన్ 18: మద్యం సేవించి వాహనం నడిపిన కేస్‌లో ఒకరికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయస్థానం బుధవారం తీర్పు వెలువరించింది. గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన చింతల నాగయ్య మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడటంతో అతనిపై కేస్ నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. కోర్టు నిందితుడికి ఒక రోజు జైలు శిక్ష రూ.1000 జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు విస్తరణకు సహకరించాలి: ఎమ్మెల్యే

మర్రిగూడ, జూన్ 18 : చండూరు మండలంలోని బంగారిగడ్డ నుంచి మండలంలోని లెంకలపల్లి వరకు నిర్మిస్తున్న 66 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులకు గ్రామస్తులు సహకరించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. లెంకలపల్లిలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. రోడ్డు వెడల్పులో పాక్షికంగా, పూర్తిగా ఇండ్లు కోల్పోతున్న బాధితులందరికీ న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ



రామాంజిరెడ్డి మృతదేహానికి నివాళి

తిరుమలగిరి(సాగర్), జూన్ 18: మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు శాగం రామాంజిరెడ్డి మంగళవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బుధవారం రామాంజిరెడ్డి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజుయాదవ్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బీవీ రమణరాజు, నాయకులు రిక్కల మధుసూదన్‌రెడ్డి, గుంటుక వెంకట్‌రెడ్డి, నాగెండ్ల వెంకట్‌రెడ్డి, శాగం రాఘవరెడ్డి, నాగిరెడ్డి, మల్లు రవీందర్‌రెడ్డి, బెడుదూరి వెంకట్‌రెడ్డి, పగడాల సైదులుయాదవ్, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, తేరా రాఘవరెడ్డి ఉన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజు దోపిడీని అరికట్టాలి



సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఆయా సంఘాల నాయకులు

మిర్యాలగూడ, జూన్ 18: పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరుతూ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు బుధవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలను పాటించడంలేదన్నారు. వారి పాఠశాలల్లోనే పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, షూ, బెల్టులు, టైలు కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని అన్నారు. ఒక్కో విద్యార్థి నుంచి అడ్మిషన్ ఫీజు రూ.5 వేల నుంచి రూ.10 వేలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తల్లిదండ్రుల నుంచి నర్సరీ విద్యార్థికి రూ.50 వేలు బలవంతంగా వసూలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజు దోపిడీని అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో తాళ్లపల్లి సురేశ్, పరంగి సురేశ్, లావూరి రవీందర్‌నాయక్, గాదగోని మహేశ్ గౌడ్, రాజు, నరేశ్, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కోటమైసమ్మ ఆలయానికి రూ.10 లక్షల ఆదాయం



వేలం నిర్వహిస్తున్న ఈవో నవీన్ కుమార్

నిడమనూరు, జూన్ 18 : మండలంలోని ఇండ్లకోటయ్య గూడెం శివారులో కొలువైన శ్రీకోటమైసమ్మ అమ్మవారికి తలనీలాల సేకరణ హక్కుల వేలం ద్వారా రూ.10 లక్షల ఆదాయం సమకూరింది. బుధవారం ఆలయ ఆవరణలో తలనీలాల సేకరణ హక్కుల టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. వేలందారులు రూ.7.70 లక్షల వరకు పాడగా.. సీల్డ్ టెండర్‌లో రూ.10 లక్షలకు దాచేపల్లికి చెందిన దాసరి రామకృష్ణ వేలం హక్కులు దక్కించుకున్నారు. గతంలో తలనీలాల సేకరణ హక్కులు దక్కించుకున్న వేలందారు అర్థాంతరంగా వదిలేయడంతో సేకరించిన తలనీలాల విక్రయ హక్కుల వేలం నిర్వహించగా కిలో రూ.7200 హక్కులను సైతం దాసరి రామకృష్ణ దక్కించుకున్నారు. తలనీలాల సేకరణ హక్కుల వేలం సందర్భంగా ఏటా ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటుండగా ఈసారి ప్రశాంత వాతావరణంలో ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సిరికొండ నవీన్ కుమార్, మిర్యాలగూడ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఏడుకొండల్, ఆలయ ఫౌండర్ ట్రస్టీ చౌటి ఆంజనేయులు, ఆలయ సిబ్బంది నార్ల శ్రీనివాస్, నార్ల రమణయ్య, వెంకన్న, రాజు, కోటయ్య తదితరులున్నారు.

## 'ప్రజలను మోసం చేస్తున్న చైతన్య విద్యా సంస్థలు'

నార్కట్‌పల్లి జూన్ 18 : చైతన్య విద్యా సంస్థలు విద్య పేరుతో మోసం చేస్తున్నాయని బీసీ సంఘం నాయకులు ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్న విషయాన్ని ఎంఈవో కూకుట్ల నర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంఈవో తన సిబ్బందితో కలిసి పాఠశాలలో పుస్తకాలు విక్రయిస్తున్న కార్యాలయాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ బస్సు ఫీజులు, బ్యాగులు, పుస్తకాలు అంటూ యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు జిల్లా మాలింగం, భాస్కర్, విజయ్ కుమార్‌రెడ్డి, విష్ణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో అధ్యాపకుడికి 65వ ర్యాంకు



గుర్రంపోడు,జూన్ 18: ఉస్మానియా యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో గుర్రంపోడు మండలం పిట్టలగూడెంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్న మస్న వేణుగోపాల్ న్యాయ విభాగంలో 65వ ర్యాంకు సాధించారు. బుధవారం ఆయనను కళాశాలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారూక్, రామకృష్ణ, వెంకన్న, అతియా అంజుం, శ్రీలత, వార్డెన్ షేక్ సయ్యద్‌మియా పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

మర్రిగూడ,జూన్ 20 : మండలంలోని దామెరభీమనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ ఉదావత్ లచ్చిరాం బుధవారం క్రీడా సామగ్రి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు ఆటపాటల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజులత, కొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆహార పరిరక్షణే లక్ష్యం



నల్గొండలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

నల్లగొండ రూరల్,జూన్ 18: ఆహార పరిరక్షణ, ప్రమాణాల ప్రాముఖ్యతను ప్రజల్లో పెంపొందించాలనే లక్ష్యంతోనే నల్లగొండలో ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించినట్లు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులో గల పలు టీ స్టాల్స్, హోటళ్లు, కాపీ షాపులు, ఆహార విక్రయ కేంద్రాల్లో నమూనాలు సేకరించారు. తనిఖీల్లో పలు లోపాలను గుర్తించినట్లు తెలిపారు. వ్యాపారులు నిబంధనలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ వెంకటపతి, శాంపిల్ అసిస్టెంట్ రమేశ్, సిబ్బంది మహేశ్ పాల్గొన్నారు.

## మెట్ట వరి సాగుతో అధిక లాభాలు

త్రిపురారం, జూన్ 18: మెట్ట వరిసాగులో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు గడించొచ్చని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మిర్యాలగూడ ఏరియా మేనేజర్ తారక్ సుబ్బుసింగ్ అన్నారు. బుధవారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో రెడ్డి ప్రసాద్ వ్యవసాయ క్షేత్రంలో సొంత మల్టీక్రాప్ ప్లాన్‌ఎంటర్ సీడ్ డ్రిల్ సహాయంతో వరి విత్తనాలను వేశారు. ఈ సందర్భంగా సుబ్బుసింగ్ మాట్లాడుతూ మెట్ట వరి సాగులో పొలాన్ని బురద చేసి గొర్రు తోలిన అనంతరం కేవలం 3 నుంచి నాలుగుసార్లు దుక్కిదున్నినా సరిపోతుందన్నారు. నారుమడిలో నారు పెంచాల్సిన అవసరం లేకుండానే, నాటు వేయడానికి కూలీలు లేకుండానే పంటలు పండించొచ్చని తెలిపారు. ఈ పద్ధతిలో దొడ్డురకం వడ్లు 15 నుంచి 20 రోజులు, సన్నరకం వడ్లు 12 నుంచి 15 రోజులలోపు మొలకెత్తుతాయన్నారు. సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాసికపు సరిత, జూనియర్ ఫీల్డ్ ఆఫీసర్ గున్‌రెడ్డి ప్రమీల తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కొండమల్లేపల్లి, జూన్ 18 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ అజ్మీర రమేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రోడ్డులో ట్రాఫిక్ బోలార్డ్స్ డార్క్ ఐలను అమర్చారు. వాహనాలను రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సుధీర్ కుమార్, పంచాయతీ కార్యదర్శి డాకునాయక్ పాల్గొన్నారు.

## బండమీదిగూడెం రోడ్డుపై గుంతల పూడ్చివేత



శాలిగౌరారం, జూన్ 18: ఊట్కూర్ గ్రామం నుంచి బండమీదిగూడెం వరకు రోడ్డు గుంతలమయంగా మారడంతో స్కూల్ బస్సులు, ఆటోలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి రోడ్డు వేయాలని పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో యువకులు, ట్రాక్టర్ డ్రైవర్లు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రోడ్డును బాగు చేసుకున్నారు. మొరం పోసి చదును చేశారు.

## ఎన్నికల్లో లబ్ధికోసమే రైతు భరోసా



కట్టంగూర్, జూన్ 18 : స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా పేరుతో రైతులకు ఎరవేసేందుకు క్రాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు ఆరోపించారు. బుధవారం కట్టంగూర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సర్కార్ రైతుల గోస పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో 4 దఫాల రైతు భరోసాకు ఎగనామం పెట్టి రైతులను మోసం చేసిందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల ముందు రైతుల ఖాతాల్లో రైతుబంధు ఇచ్చి ఓట్లు వేయించుకున్న ఘనత కాంగ్రెస్ నాయకులకే దక్కిందన్నారు. పాలనా వైఫల్యాలు, ఇచ్చిన హామీలపై దృష్టి మళ్లించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టిందన్నారు. కాంగ్రెస్ ఆడుతున్న కపట నాటకాలను ప్రజలు, రైతులు గమనిస్తున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## గ్రామీణ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

కట్టంగూర్, జూన్ 18 : మండలంలో పలు గ్రామాల్లో శిథిలావస్థ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని బీజేవైఎం మండల అధ్యక్షుడడు బత్తిని నాగరాజు అన్నారు. రోడ్లు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తూర్పాయిగూడెం, ఎరసానిగూడెం, పరడ, తొట్లవారిగూడెం, చెర్వు అన్నారం, కురుమర్తి, అక్కలాయిగూడెం గ్రామాలకు వెళ్లే రోడ్లను బీటీగా మార్చాలన్నారు. కట్టంగూర్ బస్‌స్టాండ్ నుంచి కురుమర్తి క్రాస్ రోడ్డు వరకు సర్వీస్ రోడ్డు నిర్మించాలని కోరారు. బీజేపీ మండల అధ్యక్షుడు నీలం నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, నాయకులు బసవోజు వినోద్, చౌక్కాల చరణ్, కాడింగ్ శ్రవణ్, కొరివి నాగరాజు, చందు, పులకరం గోపి ఉన్నారు.

## విధుల్లోకి తీసుకోవాలని నిరసన

మిర్యాలగూడ, జూన్ 18: మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు జ్యోతి తనను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య ఆమెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వస్కుల భరత్, కిరణ్, ఇమ్మానియేల్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FOR SALE

★ సూర్యాపేట పాత మెయిన్ రోడ్డులో 600 చ||గజాల నాగేంద్ర కిరాణం, శ్రీనివాసు అపరాల షాపు వెనుక Sale / Development చేయుటకు గలదు. సంప్ర : 9848948440

PLOT FOR SALE

★ సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
(గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ: 9182777625, 9182777635 | | దేవరకొండ: 9182777635 |
| హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638 |
| మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638 |